# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

41 - యూదా యేసును అప్పగించుట

(JESUS IS BETRAYED BY JUDAS)



సమర్పించినవారు

బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

**Bible Stories for Children to Read and Color**

## 41 - యూదా యేసును అప్పగించుట

(JESUS IS BETRAYED BY JUDAS)



# 41 - యూదా యేసును అప్పగించుట

(JESUS IS BETRAYED BY JUDAS)

లూకా 22:47-54

యేసు శిష్యులలో ఒకడు యూదా. యేసుకంటే యూదా ధనమును ఎక్కువగా ప్రేమించుట మొదలుబెట్టెను. యేసును పట్టి తమకు అప్పగించుటలో సహాయపడితే యూదాకు ధనమును ఇస్తామని కొంతమంది చెడ్డవారు చెప్పారు. యేసు ఒలీవల కొండలలో ఉన్న గెత్సేమనే వనములో ప్రార్థించుచున్న సమయములో సమస్త ప్రజల కొరకు యేసు చనిపోవుట దేవుని చిత్తముగనుక ఒక దేవదూత పరలోకమునుండి దిగివచ్చి దేవుని చిత్తమును నెరవేర్చనున్న యేసును బలపర్చెను. అప్పుడు యూదా తాను యేసు స్నేహితునిగా కపటముగా అక్కడకు వచ్చెను. అతడు యేసును ముద్దు పెట్టుకొని సైనికులు తీసుకొనిపోవుటకు కావలసిన వ్యక్తి ఇతడే అని సైగ చేసెను. ఆచెడ్డమనుష్యులు యేసు పట్టుకొనిన వెంటనే ఆయన చుట్టూ త్రాళ్ళువేసి బంధించిరి. తరువాత యేసు స్నేహితులందరు ఆయనను విడచి పారిపోయిరి. వారు భయపడిరి గనుక ఆయనను విడిచి పారిపోయిరి.

ప్రార్థన

ప్రియమైన యేసూ! సమస్త ప్రజల స్నేహితుడా! మీరు ఎల్లప్పుడు ప్రేమగలిగి సత్యమునే పలికెదరు. మీరు మా పాపములను క్షమించి మేము ఎల్లప్పుడు సత్యమును పలుకునట్లు సహాయము చేయుము. యేసు నామమున ప్రార్థించుచున్నాము. ఆమెన్!

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

సామెతలు 12:22

"అబద్ధమాడు పెదవులు యెహోవాకు హేయములు. సత్యవర్తనులు ఆయనకు ఇష్టులు."

# బైబిల్ లోని జీవులు

## ఊసరవెల్లి



పరిసరములకు తగినట్లుగా తన శరీరములోని రంగులను ఊసరవెళ్ళి మార్చుకొనును. అది ఎప్పుడు ఏ రంగులో ఉండునో మనకు తెలియదు.

యూదా కూడా ఇటువంటి ఊసరవెళ్ళిలాంటి వాడు. అతడు యేసుకు స్నేహితుడుగా ఉండి తరువాత యేసుకు శత్రువుగా మారిపోయినాడు.

# కీర్తనలు 31:11-18 మరియు 23-24

11 నా శత్రువులు నన్ను ద్వేషిస్తారు. నా పొరుగు
వాళ్లంతా నన్ను కూడా ద్వేషిస్తారు . నా బంధువు
లంతా వీధిలో నన్ను చూచి భయపడతారు. వారు
నానుండి దూరంగా ఉంటారు.
12 నేను ఏదో పోయిన పనిముట్టులా ఉన్నాను. నేను
చనిపోయానేమో అన్నట్టు ప్రజలు నన్ను పూర్తిగా
మరచిపోయారు.
13 ప్రజలు నన్ను గూర్చి చెప్పే దారుణ విషయాలు
నేను వింటున్నాను. ప్రజలు నాకు విరోధంగా
తిరిగారు. వాళ్లు నన్ను చంపాలని తలుస్తున్నారు.
14 యెహోవా, నేను నిన్ను నమ్ముకొన్నాను. నీవే
నా దేవుడవు.
15 నా ప్రాణం నీ చేతుల్లో ఉంది. నా శత్రువుల
నుండి నన్ను రక్షించుము. నన్ను తరుముతున్న
మనుష్యుల నుండి నన్ను రక్షించుము.
16 దేవా, నీ సేవకునికి దయతో స్వాగతం పలుకుము.
నన్ను రక్షించుము.
17 యెహోవా, నేను నిన్ను ప్రార్థించాను. కనుక
నేను నిరాశ చెందను. చెడ్డవాళ్లు నిరాశ చెందుతారు,
మౌనంగా వారు సమాధికి వెళ్తారు.
18 ఆ చెడ్డవాళ్లు గర్వించి, మంచి వాళ్లను గూర్చి
అబద్ధాలు చెబుతారు. ఆ చెడ్డవాళ్లు చాలా గర్వి
ష్ఠులు. కాని అబద్ధాలు చెప్పే వారి పెదవులు నిశ్శబ్దం
అవుతాయి.
23 దేవుని వెంబడించు వారలారా, మీరు యెహో
వాను ప్రేమించాలి. యెహోవాకు నమ్మకంగా
ఉండే ప్రజలను ఆయన కాపాడుతాడు. కానీ తమ
శక్తిని బట్టి గొప్పలు చెప్పే గర్విష్ఠులను యెహోవా
శిక్షిస్తాడు.
24 యెహోవా సహాయం కొరకు నిరీక్షించే వారలారా
గట్టిగా, ధైర్యంగా ఉండండి.

Translated by CLCI Bible College - Nidubrolu